పి ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి, కలప వ్యాపారి శ్రీ ఎల్. పి. రమణారెడ్డి, ఇన్సురెన్సీమన్ యజమాని శ్రీ కె వెంకటరెడ్డి న్యాయవాది శ్రీ సుందరాచారి, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి, స్థానిక కానవసమ్మేళన శ్రీ అన్నదాత మానవరావు ఇద్దరు విద్యార్థి నాయకులు తదితరులు కాంతారావు దుశ్చర్యలను ఖండించారు.

కాంతారావు దుశ్చర్యలనుఖండించటానికి బసులు సమర్థించటానికి పూనుకున్న మార్కిస్టుపార్టీ నైజాలను శ్రీ కృష్ణారెడ్డి విమర్శించారు.

ఈ దుశ్చర్యలు జరిపిన తరువాత కాంతారావు, అతని అనుచరులు, మార్కిస్టులు పూర్తిగా ప్రజలనుండి వేరుపడినట్లే నూరు.

కాంతారావు కొంతమంది మార్కిస్టులతో సహా అతని అనుచరుల 80 మందిని పోలీసులు అరెస్టుచేశారు. వీళ్ళందరూ ఇంత వరకూలా కస్టడీలో వున్నారు

మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశం

డిసెంబరు 26 నుండి

బొరంగాబాద్, డిసెంబరు 16

భారత కమ్యూనిస్టుపార్టీ, మహారాష్ట్ర సమితి డిసెంబరు 26 నుండి బొరంగాబాద్‌లో మూడు రోజులపాటు సమావేశమౌతుంది. ఈ సమావేశాన్ని శ్రీ వర్ధెలాయి ప్రారంభిస్తారు. శ్రీయుతులు డాంగే, డాక్టర్ జెడ్ ఏ. అహ్మద్, నానాపాటిల్ వగైరాలు హాజరౌతారు.

రాజకీయ పరిస్థితులనే గాక, మహారాష్ట్ర మైనారిటీ పరిస్థితి విషయంపై సమావేశం రిపోర్టు, విద్యుత్ సమస్య మహారాష్ట్రబంద్, జాతీయ ఐక్యత మున్నగు విషయాలను గూర్చికూడా సమావేశం చర్చిస్తుంది. (యు ఎన్. ఐ.)

కొయ్నాలో మృతుల సంఖ్య పెరుగుదల

పూనా, డిసెంబరు 17

కొయ్నాలో గతశనివారం సంభవించిన భూకంపాల మూలంగా మృతులైన వారి సంఖ్య 130 కి పెరిగినట్లు కొయ్నా సమీపంలోని పల్లెలనుండి వచ్చిన సమాచారం వెల్లడిస్తోంది మొత్తం మృతుల సంఖ్య 200 ఉండుండవని యు ఎన్ ఐ విలేకరికి సతారా కలెక్టరు ఫోనులో చెప్పారు

భూకంపాల మూలంగా కరాడ్ తాలూకాలోని 191 పల్లెలలోనూ 182 పల్లెలు బాగా దెబ్బతిన్నాయి. 10 వేల గృహాలు నేలమట్టం కాగా 6 వేల గృహాలు బాగుచేయవలసేంతగా కూలిపోయాయి నేడు వర్షం ఉధృతంగా కురిసింది. 300 మంది రిజర్వు పోలీసులు సహాయ కార్యకలాపాలకై పంపబడ్డారు (యు ఎన్. ఐ)

కార్మికవర్గ ప్రయోజనాలకై వివిధ ట్రేడ్ యూనియన్ కేంద్ర సంస్థల ఉమ్మడి వేదిక

అవసరమని ఏ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ సతీష్ లూంబా విజ్ఞప్తి

అహ్మదాబాద్, డిసెంబరు 17

కార్మికవర్గ ప్రయోజనాల కోసం పోరాడేందుకు వివిధ కేంద్ర కార్మిక సంస్థలు, తమ సిద్ధాంత విభేదాలను అవలంబించి ఒక ఉమ్మడి వేదికను ఏర్పాటు చేసుకోవాలి అని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సతీష్ లూంబా నిన్న ఇక్కడ జరిపిన ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు

లోగడ హింద్ మజ్దూర్ సభవారు యిలాంటి ప్రతిపాదనలు చేశారు సిద్ధాంత విభేదాల కారణంగా అది సాధ్యపడివుండకపోవచ్చు అయినా జయప్రదం అయ్యే వర్తమానం నిర్వర్తనంగా యీ కృషి కొనసాగవలసిందే అని ఆయన అన్నారు. ఇలాంటి సుస్థిర పటిష్టమైన ఐక్యత సాధించబడాలని ఏ. ఐ. టి. యు సి గారంగా వాంఛిస్తూ వుంది ఇందుకు మేము ఎలాంటి త్యాగాలు పెట్టడం యీ ఏకైక లక్ష్యం కార్మిక ప్రయోజనాలకే అని ఆయన అన్నారు.

ఈ గోష్ఠిలో ఒక విలేకరి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా, పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి కోర్టులకువెళ్ళే పద్ధతి కంటే, యజమానులు కార్మికసంఘాల ముఖ్యులు సంప్రతింపులే హెచ్చు ప్రయోజకరమని తమనంత్ర భావిస్తున్నదని శ్రీ లూంబా చెప్పారు.

మైసూర్ హోమ్ మంత్రి రాజీనామా

బెంగుళూరు, డిసెంబరు 17

మైసూరు హోమ్‌మంత్రి శ్రీ ఎస్. వి రామారావు తన పదవికి రాజీనామా చేశారు.

ఆయన తన రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రికి నిన్న అందజేశారు. అయితే ఆ రాజీనామా ఇంతవరకు ఆమోదింపబడలేదు (యు. ఎన్. ఐ.)

రుమేనియా - రష్యా సంయుక్త ప్రకటన

సోవియట్‌లో - రుమేనియా ప్రతినిధివర్గ పర్యటన సందర్భంగా

(మాస్కో ప్రత్యేక విలేకరి)

మాస్కో, డిసెంబరు 16

రుమేనియా కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వ ప్రతినిధి వర్గం సోవియట్‌లో పర్యటించిన అనంతరం సోవియట్ రుమేనియాలు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఉభయరాష్ట్రీయ సమస్యలు పెక్కింటి పై ఆ యిదేశాల మధ్య ఏకీభావం ఉన్నట్లు ఈ ప్రకటన ద్వారా వెల్లడైంది. ప్రధాన సమస్య లన్నింటిపైన ఉభయదేశాల నాయకుల మధ్య చర్చలు జరిగాయి

'సోవియట్ దేశాలు, కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకు అన్ని విధాల సహకరించవలసిన అవసరతను ఈ సంయుక్త ప్రకటనలో నొక్కి చెప్పారు.

ఉభయదేశాల కమ్యూనిస్టుపార్టీల మధ్య సహకార సంబంధాలను పెంపొందించుకోవలసిన అవసరాన్నిగురించి. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సమస్యలను గురించి చర్చలు నాగింపారు.

మార్క్సిజమ్ - లెనినిజమ్ సూత్రాలు, కార్మిక అంతర్జాతీయత, సోదర పార్టీల అంగీకృత సంయుక్త ప్రకటనలు ప్రాతిపదికగా కమ్యూనిస్టుపార్టీల మధ్య ఐక్యతను సాధించాల్సిన అవసరతను గురించి సంయుక్త ప్రకటనలో నొక్కి చెప్పారు.

సోషలిజం, కమ్యూనిజాల నిర్మాణంలో యుద్ధ విచారణ, సామ్రాజ్యవాద శక్తుల దురాక్రమణను అరికట్టటాన్ని నిర్ణయాత్మక పాత్రను కల్గివుంటాయని సోవియట్, రుమేనియాలు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి.

విమర్శనం విరోధిత న్యాయసమ్మత పోటాటాలకు అన్నివిధాల సహాయిస్తూనే ఉభయ దేశాల నాయకులు మరోసారి తమ దృఢనిశ్చయాన్ని ప్రకటించారు. సామ్రాజ్యవాద దురాక్రమణను అరికట్టేందుకు బాల్కన్ ప్రాంతాన్ని అణుశక్తిరహితం చేయాలని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. బహుళ ప్రతిపత్తి సమస్యలను గురించి సమావేశంలో చర్చించినట్లు ఉభయదేశాల నాయకులు తమ సంయుక్త ప్రకటనలో తెల్పారు. ఉభయపక్షాల ఆర్థిక సహకారం ఒప్పందాలను త్వరగా అమలు జరపటాలను గురించికూడా ఉభయ దేశాల నాయకులు చర్చించినట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

వచ్చే ఫిబ్రవరి మాసంలో బుడాపెస్టులో కమ్యూనిస్టుపార్టీల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రతిపాదనం గురించి. ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమావేశ ప్రస్తావనగాని ఈ సంయుక్త ప్రకటనలో లేదు. దాటివట్ట రుమేనియా బైటలో మార్పులేనట్లు తెలియవస్తున్నది.

మావో సతి అధికారులకు స్వస్తి

హాంగ్‌కాంగ్ పత్రిక వెల్లడి

హాంకాంగ్, డిసెంబరు 16

చైనా ప్రధాని చౌ-ఎన్-లై, రక్షణ మంత్రి లిన్‌పియావో ఏకమై, మావో సతి అధికారాలకు స్వస్తి చెబుతున్నట్లు, ఆమెను రాజకీయ రంగం నుండి బలవంతంగా తొలగించివేస్తున్నట్లు హాంగ్‌కాంగ్‌లోని 'మింగ్‌పావో' పత్రిక నేడు రాసింది

మావోపతిమంది అధికారాలన్నీ ఇప్పటికే బలవంతంగా లాగివేయబడినట్లు పెకింగ్ వార్తలు తెలియజేస్తున్నాయని ఆ పత్రిక పేర్కొన్నది

ఇటీవల ఒక వద్దనే చైనా ప్రధాని మాట్లాడుతూ 'మావోసతి యిహాంగ్‌పింగ్ సాంస్కృతిక విప్లవానికి ఎంతో సేవచేసింది కనుక ఏమి చేసినందుకు ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నది. దాని విశ్రాంతి తీసుకోవలసిందిగా ఆమెను మేము కోరాము" అని చెప్పినట్లు ఆ పత్రిక వెల్లడించింది.

దక్షిణ మంత్రి లిన్‌పియావో ఎద్దలుగూడా ఈ విషయంలో చౌఎన్‌లైకు అండగా నిల్చినట్లు ఆ పత్రిక తెలిపింది.

చౌఎన్‌లై, లిన్‌పియావోలు ఇద్దరు కలసి మావోసతి అధికారాలు తగ్గిస్తూవుంటే మావో పైకం తన భర్తకు వత్తాసుగా రాగలనేగో లేదని, ఆమెన ఆరోగ్యం బాగా క్షీణించి వున్నదని ఆ పత్రిక రాసింది

(యు ఎన్. ఐ.)

ఆల్జీరియాలో ప్రశాంత పరిస్థితి

ఆల్జర్స్, డిసెంబరు 16

నిన్న సైనిక తిరుగుబాటు విఫలమైన తర్వాత ఇవాళ ఆల్జీరియాలో ప్రశాంత పరిస్థితి నెలకొని వున్నట్లు ఆల్జీర్స్ నుండి అందిన వార్తలు తెల్పుతున్నాయి

అయితే అధ్యక్షుడు బౌమెడిన్ అనుకూల సేనలు గత రాత్రి అంతా అప్రమత్తంగా గస్తీ తిరగటం సాగించాయి

నేటి ఉదయం మొత్తం సైనిక మండలి రద్దు చేయబడినట్లు తెలుస్తున్నది. నిల్చిన తమ బౌమెడిన్ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నట్లు స్పష్టమైన ప్రకటనను చేశారు.

నిన్న తిరుగుబాటు సందర్భంగా ప్రధాని బెన్‌బెల్లా ఇతరులు ఇలపరచే ఎనిమిదుగురు బౌమెడిన్ అనుకూల సైనికులకు మధ్య ఎన్‌ఎఫ్ ప్రాంతంలో కాల్పులు జరిగిందని. అక్కడ అధికారులు పొరుగు దేశానికి పారిపోయారని ఆ ప్రాంతాలకి నేడు అధిక సంఖ్యలో అంబులెన్సు కారులు పంపబడినాయని వార్త తెల్పుతున్నది.

కర్నల్ బెలిడి, అతని ముఖ్య సహకారులు ఎల్ ఎఫ్ఎన్ ప్రాంతంలో పట్టబడినారని, ఆ ప్రాంతంలో పోరాడుతున్నారని ప్రభుత్వ అధికారులు చేసిన తిరుగుబాటును అణచివేసిన పోరాటపు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికా, రొడీషియా పోర్చుగల్ పై ఆంక్షలు

వారికి ఎలాంటి సహాయం చేయగూడదని ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ తీర్మానం

ఐ. రా. స, డిసెంబరు 16

వలసాధిపత్య, జాతివివక్షణావిధానానికి స్వస్తిచెప్పేంత వరకూ దక్షిణాఫ్రికా, రొడీషియా పోర్చుగల్ దేశాలకు యెలాంటి సహాయంచేయరాదని ఐ. రా. స సర్వసభ్య సమావేశం యితర ప్రపంచ దేశాలకు పిలుపుయిస్తూ ఈ రోజు తీర్మానించింది

ఈ తీర్మానానికి 88 ఓట్లు అనుకూలంగా 8 ఓట్లు ప్రతికూలంగా తర్వాయి. 17 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఈ రోజు చర్చ జరిగిన సందర్భంగా అనేకమంది ప్రతినిధులు దక్షిణాఫ్రికా, పోర్చుగల్, రొడీషియా యితర దేశాలను తీవ్రంగా విమర్శించారు

అంతర్జాతీయ శాంతి, భద్రతలకు వ్యతిరేకంగా యీ మూడుదేశాలు ఒక కూటమిని ఏర్పాటు చేశాయని ప్రకటించారు

వలసలుగావున్న యితర ప్రాంతాలకు స్వాతంత్ర్యం ప్రకటించవలసిందిగా ఆదేశించి గడువును పొడిగించడానికి వలస వ్యవస్థపోకడల ప్రత్యేక కమిటీకి అధికారం యిస్తూ తీర్మానించింది.

ఈ కమిటీలో 24 దేశాలున్నాయి.

వలస ప్రాంతాలలో వున్న అన్ని సైనిక స్థావరాలను యెత్తివేయ వలసిందిగా ఐరా వ జనరల్ అసెంబ్లి డిమాండ్ చేసింది.

ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేసిన దేశాలలో బ్రిటన్ ఒకటి.

ఇలా ఓటు చేయడాన్ని వలస నిమ్నులకు వ్యతిరేకంగా ఓటు చేసినట్లుగా భావించగూడదని, బ్రిటన్ అంగీకరించిన భాగాలు తీర్మానంలో కొన్ని వున్నాయని బ్రిటిష్ ప్రతినిధి లార్డు కారడాన్ అన్నారు ఎత్తి తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేసిన 8 దేశాలలో దక్షిణాఫ్రికా, పోర్చుగల్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వున్నాయి.

నైరుతి ఆఫ్రికా నుండి ఉపసంహరణకై డిమాండ్

ఐ. రా. స, డిసెంబరు 17

నైరుతి ఆఫ్రికానుండి వెనువెంటనే వైదరుగా ఉపసంహరించుకోవలసిందిగా దక్షిణాఫ్రికాను ఐ. రా. స. సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది.

ఈ మేర ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 92 ఓట్లు వచ్చాయి. రెండు దేశాలు, దక్షిణాఫ్రికా, పోర్చుగల్ వ్యతిరేకంగా ఓటు చేశాయి. 18 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

పౌరసత్వపర చర్చలు జరిపేందుకు ఆహ్వానించబడిన ఐదుగురు నైరుతి ఆఫ్రికన్ల దళాన్ని వెంటనే విడుదల చేయవలసిందిగా కూడా సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది వారిపై విచారణ జరపడం వల్ల వ్యతిరేకమని తెలిసింది.

ఈ తీర్మానం 110 ఓట్లతో ఆమోదింపబడింది. దక్షిణాఫ్రికా, పోర్చుగల్ మాత్రం వ్యతిరేకించాయి

నేతాజీ ఖడ్గం ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

'స్వాతంత్ర్యాన్ని సముపార్జించడంకన్నా దాన్ని రక్షించుకోవటం కష్టం ఇలాటి పరిస్థితులలో కీ॥ శే॥ నేతాజీ ఆశయాలు దేశ ఐక్యతకు ఎంతో ఆవశ్యకం' అని నేతాజీ ఖడ్గం ఢిల్లీ తరలిన సందర్భంగా ఎర్రకోట వద్ద జరిగిన సభలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి అన్నారు

చారిత్రాత్మకమైన నేతాజీ ఖడ్గం నేటి సాయంత్రం కలకత్తా నుండి ఢిల్లీవచ్చిన సందర్భంగా వేలాదిమంది ప్రజలు ఢిల్లీ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. ఆ తరువాత వాటిని ఊరేగింపుగా ఎర్రకోటకు తీసుకువచ్చారు

దేశం ప్రతిరిగా రాష్ట్రపతి, నేతాజీ ఖడ్గాన్ని అందుకున్నారు. నేతాజీ జిందాబాద్ అని ప్రజలు జయజయధ్వానాలు చేశారు వస్తువులను బహిరంగంగా 'దిహిందీ అమ్' వద్ద ప్రదర్శనార్థమై ప్రదర్శిస్తారు.

ఉపాధ్యక్షులు, ప్రధాని, పంచ రాజకీయ పక్షాల నాయకులు పార్లమెంటు సభ్యులు ఈ సందర్భంగా హాజరైనారు.

నైరుతి ఆఫ్రికా నుండి ఉపసంహరణకై డిమాండ్

ఐ. రా. స, డిసెంబరు 17

నైరుతి ఆఫ్రికానుండి వెనువెంటనే వైదరుగా ఉపసంహరించుకోవలసిందిగా దక్షిణాఫ్రికాను ఐ. రా. స. సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది.

ఈ మేర ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 92 ఓట్లు వచ్చాయి. రెండు దేశాలు, దక్షిణాఫ్రికా, పోర్చుగల్ వ్యతిరేకంగా ఓటు చేశాయి. 18 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

పౌరసత్వపర చర్చలు జరిపేందుకు ఆహ్వానించబడిన ఐదుగురు నైరుతి ఆఫ్రికన్ల దళాన్ని వెంటనే విడుదల చేయవలసిందిగా కూడా సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది వారిపై విచారణ జరపడం వల్ల వ్యతిరేకమని తెలిసింది.

ఈ తీర్మానం 110 ఓట్లతో ఆమోదింపబడింది. దక్షిణాఫ్రికా, పోర్చుగల్ మాత్రం వ్యతిరేకించాయి

స్మగ్లింగ్ బగదిలో తెలుగు ఫోన్

అమెరికన్ మహిళలకు బెల్ కంపెనీ హెచ్చరిక

న్యూయార్క్, డిసెంబరు 16

"స్మగ్లింగ్ గిరిలో వుండగా బెల్ ఫోన్ మోగితే అప్రమత్తంగా వెళ్ళి ఫోన్ ఎత్తండి" అంటూ ఒక కొత్త రకం టెలిఫోన్‌ను ప్రవేశపెట్టిన బెల్ కంపెనీవారు అమెరికన్ మహిళలను హెచ్చరిస్తూ ప్రకటనలు గుప్పిస్తున్నారు.

ఈ కొత్తరకం టెలిఫోన్‌కు అమర్చిన ఒక తెరమీద అమూ, యిటూ కూడా మాట్లాడేందు ఒకరి కొకరు కన్పిస్తారు.

ఈ బెల్ కంపెనీవారు 1984 సంవత్సరంలో యీ కొత్తపద్ధతిని ప్రవేశపెట్టారు. ఈసమస్య అంతగా అనేక మార్పులు చేశారు. ఫోన్ బిల్లు అందిన తరువాత ఇటీవల స్మగ్లింగ్ బాధితులు పెరుగు ఇటీవల స్మగ్లింగ్ బాధితులు పెరుగుతున్నట్లు తెలియవచ్చింది.

ఈ కొత్త ఫోన్‌తో, అవతలి వైపున ఫోన్‌లో వంగిమాట్లాడే, తెరపై ఫోటోలు కూడా తీసుకోవచ్చునట

లేదీ తెలియరాలేదు.

సైనిక కమాండర్ ఆత్మహత్య

ఆల్జీర్స్ ప్రధాన సైనికమండల కమాండర్ ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు నేటిరాత్రి ఆల్జీరియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. తమకు బౌమెడిన్ ప్రభుత్వానికి అండగా వున్నారని ప్రభుత్వ అధికారులు ఉల్లంఘించినప్పటికి తన్నుకింద సైనికాధికారులు చేసిన తిరుగుబాటును అణచడంలో పోరాడి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బెదిరింపులు ఆపుచేయండి

లోక్‌సభ సభ్యునికి స్పీకర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబరు 16

తన ఉదారతను బలహీనతగా భావించి బెదిరింపులు సాగించవద్దని లోక్ సభలో స్పీకర్ నేడు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఎవరినీ ప్రత్యేకంగా సందర్శించటం తన కిష్టం లేదని ఆయన అన్నారు.

భాషా సవరణ బిల్లుపై హోంమంత్రి మాట్లాడటానికి లేవగానే శ్రీ హేమ్ బరువా మరికొందరు సభ్యులు అడ్డుతగిలారు. స్పీకర్ విజ్ఞప్తి అలక్ష్యంచి వారు చాలా ప్రసంగానికి అవకాశం కల్పించడమేగాక నాకు మాట్లాడటానికి అవకాశ మివ్వకపోతే ఈ విధంగానే అడ్డుతగులుతామని జనసంఘ సభ్యుడు కచ్‌రాయ్ పదేపదే బెదిరించడం ప్రారంభించాడు

అప్పుడు స్పీకర్ పై విధంగా అన్నారు నేడు ఒక జనసంఘ సభ్యునికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వటం జరిగిందనీ, వారికి మరొకరికి అవకాశం యివ్వటం కుదరదు స్పీకర్ తెలియచేశారు.

యు. పి. ముఖ్యమంత్రి రాజీనామా తిరస్కృతి

(1 వ పేజీ తరువాయి)

ప్రదేశ్ భారతీయ క్రాంతిదళ్ నేడు ముఖ్యమంత్రి చరణ్‌సింగ్‌ను ఆదేశించింది.

భారతీయ క్రాంతిదళ్ జాతీయ పక్ష, కార్యవర్గ సంయుక్త సమావేశం లో మాట్లాడుతూ ఈ విషయం ఇప్పటికే తమ పార్టీ ఆదేశించింది.

ముఖ్యమంత్రి పదవినుండి తనను వెనక్కు చేయవలసిందిగా చరణ్‌సింగ్ తెలియచేయకముందే యీ ఆదేశాన్ని పంపించారు యు. ఎస్. ఐ విలేకరి వ్రాస్తున్నారు.

పరిస్థితిని సమీక్షించడానికి సంయుక్త విధాయక్‌దళ్ సమన్వయ కమిటీ యీ రోజు రాత్రం తం సమావేశం జరుపుతున్నది.

ఉపసంపు సమావేశం యిక్కడ జరిగింది సంయుక్త విధాయక్‌దళ్ కు చెందిన కొంతమంది నాయకులు యిచ్చిన ప్రకటనలు చేసిన దర్శన పరిణామంగా ఉత్పన్నమయిన పరిస్థితి దృష్ట్యా ముఖ్య మంత్రి రాజీనామా యివ్వాలని ఉపసంపు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలియజేసింది.

రాజుతో రాజీకై గ్రీకు సైనిక ప్రభుత్వ తీవ్ర యత్నం

మతాచార్యుని రాయబారం

ఏథెన్స్, డిసెంబరు 16

ఇటలీకి పారిపోయిన రాజు కాన్‌స్టాంటిన్‌ను తిరిగి గ్రీసుకు రప్పించేందుకు గ్రీసులోని సైనిక ప్రభుత్వం నేడు చురుకుగా యత్నాలు సాగిస్తున్నట్లు తెలియవచ్చింది.

రాజుచేరప్పించేందుకు తామూ ముందు చొరవ తీసుకోలేదని సైనిక ప్రభుత్వ ఉపప్రధాని ఒక ప్రకటన చేసినప్పటికీ, రాజు కాన్‌స్టాంటిన్‌ను తిరిగి గ్రీసుకు రప్పించేందుకు సైనిక ప్రభుత్వం కడకు యత్నాలు చేస్తున్నట్లు దౌత్య వర్గాలద్వారా తెలియవస్తున్నది

మతాచార్యుని రాయబారం

గ్రీసు రాజకీయం అధ్యక్షుడు, విప్లవకారుడు మోస్ ఏథెన్స్‌నుండి హఠాత్తుగా బయలుదేరి రోమ్ వెళ్ళి అక్కడ రాజు కాన్‌స్టాంటిన్‌తో సంభాషణలు జరిపి తిరిగి వెంటనే ఏథెన్స్ నగరానికి వచ్చారు.

గ్రీసు సైనిక ప్రభుత్వ నాయకుడు నుండి ఇటలీకి పారిపోయిన రాజు కాన్‌స్టాంటిన్‌కు మతాచార్యుడు జెరోనిమోస్ ఒక సందేశాన్ని తీసికొని వెళ్ళినట్లు తెలుపబడుతుంది. ఆయన రోమ్‌కు వచ్చిన వెంటనే అక్కడి గ్రీసు విదేశాంగ మంత్రితో సుదీర్ఘ సంభాషణ జరిపారు.

రాజు కాన్‌స్టాంటిన్, ఆయన పత్ని అన్నే మేరీ చిత్రపటాలను నేడు గ్రీసులో అన్ని ప్రభుత్వ భవనాలలోనూ, ప్రభుత్వ కార్యాలయాలలోనూ తిరిగి నెలకొల్పారు

రాజు కాన్‌స్టాంటిన్ అవమానించినట్లయితే ఆయన స్వీకర్తగా తిరిగి గ్రీసు దేశానికి రావచ్చునని సైనిక ప్రభుత్వం ప్రకటించిన వెన్నంటనే. మతాచార్యుడు జెరోనిమోస్ రోమ్‌కు కాన్‌స్టాంటిన్‌తో తర్వాతకై బయలుదేరి వెళ్ళారు

రోమ్‌లో రాజుతో తర్వాత ముగించుకొని వచ్చిన మతాచార్యులతోపాటు విదేశాంగ మంత్రి పిసినెరిస్ కూడా

రేడియో

మంగళవారం డిశంబరు 19
శక 1889 ● మార్గశిర 28

విజయవాడ

357.1 మీ 840 కి.హెర్ట్జ్

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం. ప్రసారవిశేషాలు 6.10 భక్తిరంజని: 6.40 అం. వా 6.45 సూక్తిముక్తావళి: 6.50 బజారుధరలు. 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా: 7.15 ఆర్. సుబ్బారావు వీణ. 7.45 సంగీత శిక్షణ. జానియుల్లాఖాన్: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

11.45 హై. రిలే: 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితాలోకం: 1.30 అం. వా: 1.40 హిం. వా 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.05 చిత్రతరంగిణి 2.10 హై. రిలే: 2.30 ప్రసార సమాప్తి

సాయంత్రం 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 అం. వా: 6.05 ప్రాం. వా 6.15 పురాణ కాలక్షేపం: 6.30 చిత్రతరంగిణి 7.00 తె. వా: 7.15 వంట సిమలు: 7.45 హైదరాబాద్‌రిలే: 8.00 లలిత సంగీతం: 8.15 ఆంగ్లం. 8.30 ధ్రువతారలు రిలే: 8.40 ప్రాదేశిక సమాచార సమీక్ష. 9.00 ఈ రోజు పార్లమెంట్ 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లం 10.30 అం. వా: 10.35 జన గణ మన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

406.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6.30 వందేమాతరం. మంగళధ్వని కార్యక్రమవివరణ 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా 7.15 వి. రిలే: 7.45 సూక్తిముక్తావళి: 7.50 బజారుధరలు: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి

11.45 ఉర్దూ పాఠశాలకు సాంఘిక శాస్త్ర పాఠము 9 వ తరగతికి. 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వి. రిలే: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా 2.00 వాతావరణ సూచన. లలిత సంగీతం: 2.10 ఉన్నత పాఠశాలకు. 2.30 ప్రసారసమాప్తి.

సాయంత్రం 5.55 స్థానిక ప్రకటనలు 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా. ఉర్దూ: (హైదరాబాద్ - కడప మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 జిల్లారంగ సమీక్ష: 7.40 విరామ సంగీతం 7.45 రేడియో వార్తాపఠనం: 8.00 మిత కోరిన పాటలు: 8.30 న్యూస్‌రీల్. 8.40 లఘు సంగీతం 8.50 ఈ రోజు పార్లమెంటులో: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లం: 10.30 అం. వా 10.35 హిం. వా: 10.40 జన గణ మన. సమాప్తి

కడప

333.3 మీ. (900 కిలోహెర్ట్జ్)

పాట 5.55 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
పాట 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోహెర్ట్జ్)

పాట 5.55 నుండి రాత్రి 10 40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలోహెర్ట్జ్)

మధ్యాహ్నం: 2.00 నజీర్ అహమ్మద్ ఖాన్: 2.10 ఉ. వా: 2.20 శాస్త్రీయసంగీతం: 2.30 ఫీల్ కార్యక్రమం (హిందీ): 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 మరాటీ కీర్తనలు: 8 30 శంకరాచార్య - వికార్ 9.00 చిత్రతరంగిణి 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం. 10.00 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ (1420 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6.27 వందేమాతరం. మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతసుధ: 7.30 ఎస్. కృష్ణమూర్తి తంబిరాన్: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.01 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోహెర్ట్జ్)
[పాట 5.30 నుండి 6 05 వరకు
60.96 మీటర్లపై గూడా]

సాయంత్రము 5.30 ఆంగ్లం: 6.00 అం. వా 6.05 తుదిప్రసారాలు: 6.30 చిన్న పంపారం: 6.45 పిల్లల సంగీతం: 7.00 తె. వా: 7.15 సంగీత సుధ. 7.30 చిత్రగానం: 8.00 ఎస్. కృష్ణమూర్తి తంబిరాన్. 8 30 ఢిల్లి నుండి రిలే. 8.45 విరామ సంగీతం: 8.50 ఈ రోజు పార్లమెంట్: 9.00 అం. వా 9.15 ఢిల్లి నుండి రిలే: 9 30 ఎడిత్ పియాఫ్ - జ్ఞాపకం. 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన. జన గణమన. ప్రసార సమాప్తి.

కోయ తదితర అడివి జాతుల సాంస్కృతికోద్ధరణ చిన్నపిల్లవారలను చేపట్టాలని ఖమ్మంజిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మరియు ఈనెల 15 వ మంత్రి పిచ్చారెడ్డి ఆదేశించారు

క్రీడారంగం

2 వ ఇన్నింగ్సులో భారతజట్టు ప్రతిభ : 3 వికెట్లకు 136

ప్రసన్నచే 33 పరుగులకు 5 వికెట్లు

హ్యాలిక్ డిసెంబరు 16

వర్ధమానమవుతున్న భారత క్రికెట్ జట్టుకు టాస్మానియా క్రికెట్ జట్టుకు ఇక్కడ జరుగుతున్న 3 రోజుల పోటీలో నేడు రెండవ రోజు ఆట ఆధిపత్యమేనమయానికి భారతజట్టు రెండవ ఇన్నింగ్సులో 3 వికెట్ నష్టానికి 136 పరుగులు చేసింది. అంతకుముందు టాస్మానియా జట్టు మొదటి ఇన్నింగ్సులో 238 పరుగులకు ఆలౌట్ అయింది టాస్మానియా జట్టుకు భారత్ మొదటి ఇన్నింగ్సు మొదట 57 పరుగుల ఆధిక్యత వచ్చింది

టాస్మానియా జట్టులో హెచర్ ఎస్ (2 పరుగులు. స్మిత్ 21 పరుగులు. జె పాంగ్ నవెల్ 68 పరుగులు పాట్సన్ 27 పరుగులు సాధించారు.

భారత బౌలర్లలో ప్రసన్న అందరికన్నా ఎక్కువ వికెట్లు 5 వికెట్లు సాధించాడు ప్రసన్న 19 మైడన్‌లో 31 పరుగులిచ్చి ఈ 5 వికెట్లను సాధించాడు మూడు 10 మైడన్‌లో 40 పరుగులకు 3 వికెట్లు అబిద్ అలీ 1 వికెట్ నాడ్కర్ 1 వికెట్ సాధించారు వికెట్ కీపర్ ఇంద్రజిత్ సింగ్‌జీ 5 కాచెస్ సాధించాడు

భారత జట్టు రెండవ ఇన్నింగ్సులో అబిద్ అలీ 81 పరుగులు. వాడేకర్ 33 పరుగులు నరేశాయి 23 పరుగులు చేసి అజిత్ వాడేకర్ 5 పరుగులలోనూ ప్రసన్న 4 పరుగులలోనూ ఆడుతున్నారు

టాస్మానియాలోని ఎల్లవ 7 మైడన్లలో 24 పరుగులిచ్చి 2 వికెట్లు తీసింది

రోవర్సు కప్పు ఈస్ట్ బెంగాల్ కైవశం

బొంబాయి డిసెంబరు 16

కలకత్తా మోహన్ బాగన్ జట్టును పైన్ ఫుట్‌బాల్ రెండు గోలుతో ఓడించి ఈస్ట్ బెంగాల్ జట్టు 1967 సంవత్సరానికి రోవర్సు కప్పు (ఫుట్‌బాల్)ను కైవశం చేసుకుంది

ఈరోజు ఇక్కడ జరిగిన ఈ పోటీ చాలా ఆసక్తికరంగా సాగింది అయితే రెండు ఎక్రిలు ఆటగాళ్ళు మాత్ర ఆటలో నైపుణ్యం ప్రదర్శించడానికి బదులు ఫౌల్ గేము ఆడటంమీద ఎక్కువ ఆసక్తి చూపారు పదవ నిమిషాలలో ఎంపైర్ హెచ్చరించడం జరిగింది

అట సగ భాగానికి 5 నిముషాల ముందు కర్మ ఒక గోలును తరువాత 10 నిముషాలకు సమాధానం చేసిన పిరి కార్నర్ వల్లనా ఈ రెండు గోలూ సాధ్యపడ్డాయి

నలగొండ పి.డబ్ల్యు.డి. కార్మికుల సమ్మె నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

నల్లగొండ డిసెంబరు 16

నలగొండ పి డబ్ల్యు డి కార్మికులు రిటైర్‌మెంటు రద్దుకు సంబంధించి తమ కరువుభత్యం అలవెన్సుల రద్దుకు జనవరి 5 వ తేదీనుండి సమ్మె చేయాలని నిర్ణయించారు.

ఈ కోర్కెలకోసం డిసెంబరు 12 నుండి సమ్మె చేయాలని కార్మికసంఘం ఎగిక్యూటివ్ లోనే తీర్మానించి లేబర్ కమిషనర్‌కు రాష్ట్ర కార్యాలయానికి నోటీసులు పంపించింది ఇంజనీరింగ్ ఇంజనీరుకు నోటీసులు యివ్వడం జరిగింది

అయితే రీజనల్ ఇంజనీరు ఈ సమస్యను పరిష్కారానికి ప్రయత్నించారని అందువల్ల సంఘం నిర్ణయం కొంత వాయిదా వేసినట్లు సమాచారం. కార్మికులు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఇంజనీరింగ్ అధికారులతో చర్చలు జరపడం వల్ల సమ్మె వాయిదా పడుతుందని ఆశిస్తున్నారు. ఈ విషయం కార్మికులు ఎక్కడా ప్రకటించలేదు. కార్మికులు సమ్మె నిర్ణయం తీసుకున్నారు.

పవిత్ర కొత్త రికార్డు

6 వ జాతీయ ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

హైదరాబాదు డిసెంబరు 16

ఈరోజు ఇక్కడ ప్రారంభమైన 6 వ ఓపెన్ అథ్లెటిక్ ఛాంపియన్స్ ఎస్ పోటీలో ఆసియా బంగారు పతక విజేత పవిత్ర సమీపంలో డిస్కస్ త్రోలో 52.04 మీటర్ల దూరం విసిరి కొత్త జాతీయ రికార్డు నెలకొల్పారు

1966 లో 50.94 మీటర్ల దూరం విసిరి పూర్వపు రికార్డు నెలకొల్పారు శ్రీ ప్రాడ్‌జంప్ లో పాల్గొన్న చెంచు మోలీ నుండి 5.83 మీ దూరం కొత్త ప్రమాణం నెలకొల్పింది. ఇదివరకటి ప్రమాణం 5.14 మీటర్లు ఈ ప్రమాణాన్ని నెలకొల్పిన రోజున ఈ పోటీలో తృప్తి పడ్డారు అని తెలియచేసింది

ఈ పోటీలు ఇక్కడి నిజాం కాలేజ్ స్టేడియంలో జరుగుతున్నాయి

ఇతర క్రీడా వార్తలు

న్యూఢిల్లీ డిసెంబరు 16

నరి సెనేను నుండి కీర్తిగాంచిన ఎస్. బాలూ (ఎథెక్స్). జె పీటర్ (హాకీ). ఎమ్ ఎల్ హోమ్ (బాస్కెట్‌బాల్). థీమెనింగ్ (కుస్తీ) హాకింగ్ (రాక్ గ్రా) లకు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ రేపు ఇక్కడ జరిగే ఒక సత్కారంలో అర్జున అవార్డులను ప్రదానం చేస్తారు

* * *

బొంబాయి డిసెంబరు 16

ఇక్కడ జరుగుతున్న క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా పోటీలు సింగిల్స్ టోర్నమెంట్ పోటీలో సెంట్రల్ జోన్‌కి చెందిన ఎమ్ జయరామ్‌పై 15 8 15 8 విజయంతో పోలండ నరేష్‌గోయల్ క్వార్టర్ ఫైనల్సు చేరుకున్నాడు

* * *

న్యూఢిల్లీ. డిసెంబరు 16

ఇక్కడ జరుగుతున్న డ్యూరాండ్ కప్పు ఫుట్‌బాల్ పోటీలో నేడు ఆర్మీలెవెన్ టీం ఢాకా జట్టును 1.0 గోలుతో ఓడించి క్వార్టర్ ఫైనల్సులో చోటు సంపాదించుకుంది.

* * *

మద్రాసు, డిసెంబరు 16

ఇక్కడ జరుగుతున్న 27 వ అఖిలభారత 'బాటిరేస్' పైనల్సులో కూడా రోయింగ్ కర్నాటక వాడింది మద్రాసు రోయింగ్ క్లబ్ వా పియన్‌షిప్ గెల్చుకుంది. మద్రాసు క్లబ్బు జట్టు 8 నిముషాల 26 సెకండ్లలో ఈ దూరాన్ని ముగించింది

పాకిస్తాన్‌లో బస్సుప్రమాదం ఐదుగురి మరణం

రావల్పిండి. డిసెంబరు 16

నల్లని పాకిస్తాన్‌లో రావల్పిండికి 46 మైళ్ళ దూరంలో వున్న ఇక్కడ వద్ద రెండు బస్సులు ఢీకొనడంవల్ల ఐదుగురు ప్రయాణీకులు తమ ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదానికి కారణం తెలియవలసి వుంది

14 మంది పి.డబ్ల్యు.డి ఉద్యోగులకు నిరుద్యోగం

(విశాలాంధ్ర విలేకరి)

నూజివీడు డిసెంబరు 15

కృష్ణాజిల్లా నూజివీడు ఎడ్డణంలో వున్న ఏ డబ్ల్యు డి. స్పెషల్ ఇన్వెస్టిగేషన్, వర్క్ డివిజన్ ఆఫీసును నేటితో ఎత్తివేశారు దీనివల్ల 4 గురు సూపర్‌వైజర్లు, 6 గురు జవాన్లు, ఒక గుమాస్తా, ఒక స్టెనో టైపిస్టు, ఇద్దరు పేస్టర్లకు నిరుద్యోగం ఏర్పడింది

అంతేగాక 1966 మార్చి ఆఖరునకు ఆంధ్ర వర్కర్‌లో సుమారు 12 వందలమంది సూపర్వయిజర్లు, 7 వందలమంది జూనియర్ యింజనీర్లు, ఉద్యోగాల నుండి తొలగించబడ్డట్లు తెలుస్తుంది. ఈ తొలగింపువల్ల మరికొంత మంది గుమాస్తాలు, పేస్టర్లు, జవాన్లు కూడా తొలగింపబడే అవకాశం గలదు

ఇప్పటికే 2 వేలమంది ఇంజనీర్లను తొలగించిన ఆంధ్ర వర్కర్ ప్రభుత్వం, మరల 2 వేలమంది సాంకేతికసిబ్బందిని నిరుద్యోగులను చేయుటకు పూనుకోవడం! సాంకేతికవిద్యావిస్తృతిని తరిగిట్టి రివిజన్ సమాకాభివృద్ధికి అవరోధం కాగలదు ప్రభుత్వం మొక్క ఈ తర్కవలదేనాని ఇటువంటి ఆర్థికమితిని లోనుగావడమే గాది నేటికి గాంతికత్వ ఏర్పడ నర్మిస్తున్న పథకాలు నిర్వాహకులను, వారి కుటుంబాలను, దీనార్థులను గురిచేయగలదు.

గాంచీలో ప్రభుత్వరంగపరిశ్రమల సందర్శన

కేంద్ర కార్మిక సంక్షేమ సంఘం చే

గాంచీ. డిసెంబరు 16

కేంద్ర కార్మిక సంక్షేమ సంఘం నిన్నటి ఆర్ కె మాలవ్యా నాయకత్వాన గాంచీలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలు భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ హిందుస్థాన్ ఉక్కు ఫ్యాక్టరీ జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ మరి కొన్ని పరిశ్రమలను నిన్న యిక్కడ కలుసుకున్నారు. ఆ పరిశ్రమలలో సంక్షేమ పథకాలు ఏర్పాట్లను కూడా వారు క్షుణ్ణంగా చూశారు

నేడు వారు అహమ్మదాబాద్ వెళ్ళారు. కమిటీ నివేదిక 1968 సెప్టెంబరులో సమర్పించబడనున్నట్లు భావించబడుతోంది.

నల్లగొండజిల్లాలో విద్యార్థుల సమ్మెలు

విద్యార్థులపై పోలీసుల దమనకాండ: అరెస్టులు

—శ్రీ ధర్మభిక్షం ఖండన

(విశాలాంధ్ర విలేకరి)

నల్లగొండ డిసెంబరు 16

నల్లగొండజిల్లా అంతటా నిన్న హైస్కూళ్ళలోనూ విద్యార్థుల సమ్మె కొనసాగుతున్నది రోజురోజుకూ పోలీసుల దారుణ కృత్యాలు మితిమీరుతున్నాయి అరెస్టులు లాఠీచార్జీలు విచ్చలవిడిగా జరుపుతున్నారు పోలీసుల దారుణ కృత్యాలను నిరసిస్తూ మాజీ శాసనసభ్యులు శ్రీ ధర్మభిక్షం ఒక ప్రకటనచేశారు వెంటనే ఫీజులను తగ్గించాలని ఆయన డిమాండు చేశారు

నల్లగొండజిల్లా అంతటా విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు. రామన్నపేట జాలూకా హైస్కూలు. ఆత్మకూరు. రామన్నపేట హైస్కూళ్ళలో విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు.

సూర్యాపేటలో బి. టి. ఏ. తో సహా 4 హైస్కూళ్ళలో సమ్మె కొనసాగుతున్నది. జాజిరెడ్డిగూడెం తిరుమలగిరి, నకిరేకల్ హైస్కూళ్ళలో కూడా సమ్మె కొనసాగుతున్నది.

దేవరకొండ తాలూకాలో దిండి, గూడపల్లి చింతపల్లి గడియగౌరారం హైస్కూళ్ళలో కూడా సమ్మె కొనసాగుతున్నది.

శ్రీ ధర్మభిక్షం ఖండన

ట్యూషన్ ఫీజులు హెచ్చింపుకు నిరసనగా సమ్మె జరుపుతున్న దేవరకొండ విద్యార్థులపై ఈ నెల 11 వ తేదీన పోలీసులు దారుణ దమనకాండ జరిపి 14 మంది విద్యార్థులను అరెస్టుచేసినందుకు నిరసిస్తూ మాజీశాసన సభ్యుడు శ్రీ ధర్మభిక్షం నేడొక ప్రకటన చేశారు

సమ్మె మూలంగా మూసివేసిన స్థానిక హైస్కూలులను ఈనెల 11 వ తేదీన అధికారులు తిరిగి తెరిచిన తరువాత. విద్యార్థులు పెద్ద నిరసన ప్రదర్శన జరిపారు. విద్యార్థులు ఊరేగింపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జీ జరిపి దారుణమైన లాఠీఛార్జీ జరిపారు. విద్యార్థులు పోలీసుల బారి నుండి తప్పించుకోవడానికి దిగ్గరలోనున్న కొండను ఎక్కాల్సి వచ్చింది. 10 మంది విద్యార్థులకు తీవ్రమైన గాయాలు తగిలాయి"

"అదేరోజు అర్ధరాత్రి పోలీసులు విద్యార్థుల నివాసాలపైన. ప్రభుత్వ హాస్టల్ పైన దాడిజరిపి. తిరిగి విద్యార్థులను దారుణంగా దాడిచేశారు. 14 మంది విద్యార్థులను అరెస్టు చేశారు."

"విద్యార్థులను మేజిస్ట్రేటుముందు హాజరు పరచేముందు తరువాత. విద్యార్థులకు సంకెళ్లు వేసి. తాళ్ళతోటి కట్టి తరలించి అవమానించారు."

"పోలీసుల ఈ నీచకృత్యాలకు నిరసనగా అలూకా అంతటా విద్యార్థులు నిరసన ప్రదర్శనలు జరిపారు కొన్నిచోట్ల విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీలు జరిపారు. కొందరి మీద జులుము లేకుండా కేసులు పెట్టారు."

"విద్యార్థుల కోర్కెలను తీర్చకుండా ప్రభుత్వం వారిమీద అమానుష కాండను దిగజారి రాక్షసం. పెంచిన ఫీజులను తగ్గించక పోయినట్లయితే అనేకమంది విద్యార్థులు తమ చదువును మానుకోవలసిన్న గత్యంతరం లేదు"

"అందువల్ల ప్రభుత్వం విజ్ఞత కనబరిచి వెంటనే విద్యార్థుల కోర్కెలను అమోదించి. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలి" అని శ్రీ ధర్మభిక్షం తన ప్రకటనలో డిమాండు చేశారు

55 వేల తెలంగాణా పతన్ దార్ల సమ్మె

అధిక వేతనాలు కోరుతూ

హైదరాబాదు డిసెంబరు 16

వేతనాలను హెచ్చించాలని, అదనపు భత్యం విడుదల చేయడం పెరిగిన అదనపు పని కి అదనపు వేతనం యివ్వాలనీ కోరుతూ తెలంగాణాలోని సుమారు 55 వేలమంది పతన్ దార్లు (గ్రామాధికార్లు) సమ్మె చేస్తున్నారు

పతన్ దార్లకు ప్రభుత్వఉద్యోగుల విలీనం నమ్ము వర్తింపచేయాలని ప్రభుత్వం తీసుకు రానున్న ప్రతిపాదనకు తెలంగాణా పతన్ దార్లసంఘం ఒక ప్రకటనలో వ్యతిరేకత తెలియజేసింది తమ పృష్ఠుడా అందుకు విన్నమైనదని ఆ ప్రకటనలో తెలియజేసింది

పతన్ దారులకు అప్పుడుమాత్రమే వారసత్వంగా సంక్రమించాయి కాని, ఉద్యోగాలు మాత్రం కాదని తెలియజేశారు.

ప్రభుత్వోద్యోగుల పని విలీనంవలన అమలుజరపబోతున్న చేసిన ప్రతిపాదనకు నిరసనగా, సంయుక్త స్టాఫ్ కౌన్సిలుమంది సంఘ ప్రతినిధులు యిటీవల సమావేశం చేశారు (యు యన్. ఐ)

చాసన్ చెప్పుచేతల్లో యు. పి. పోలీసులు

ఎస్. ఎస. పి. నాయకుని విమర్శ

కాన్పూరు. డిసెంబరు 14

ఉత్తరప్రదేశ్‌లోని హిందీ రాష్ట్రాలలో పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూన్నారని ప్రత్యేకం పోలీసులకు రాష్ట్రప్రభుత్వం అధికారంగా గాక కేంద్ర హోంమంత్రి చవ్వాన్ చెప్పుచేతల్లో ఉంటూ ఉత్తరప్రదేశ్ ఎస్ ఎస్.పి నాయకులు శ్రీ అజ్జుసింగ్ రాథోర్ నేడిక్కడ చెప్పారు.

వారణాసి అలహాబాద్. లక్నో. కాన్పూర్‌లో ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శనలపై పోలీసులు లాఠీచార్జీలు. కాల్పులు జరుపుతున్నారని పెక్కు మంది గాయపడ్డారని ఆయన పేర్కొన్నారు

ఈ విధానాన్ని పోలీసులు ఆపకపోయినట్లయితే ఉద్యమం దౌన్యవ విధానంగా మారుతుందని రాష్ట్ర శాంతి భద్రతలను తీరని నష్టం కల్గిస్తుందని ఆయన హెచ్చరించారు

కాంగ్రెసేతర ప్రభుత్వాలు సఫలమయ్యాయట

ఎస్.ఎస.పి. అధ్యక్షుని వాదన

తిరువూర్ డిసెంబరు 16

వివిధ రాష్ట్రాలలో గల కాంగ్రెసేతర మంత్రివర్గాలలో ఎస్. ఎస. పి కొనసాగించుకున్న పార్టీ స్థిరంగా ఆలోచించవలసి వుందని ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎమ్ జోషి నేడిక్కడ అన్నారు.

తేరకరాష్ట్రీ రెండవ పార్టీ మహాసభను ప్రారంభిస్తూ ఆయన. ప్రజల కోర్కెలను తీర్చటంలో కాంగ్రెసేతర మంత్రివర్గాలు విఫలమయ్యాయని అన్నారు.

బొంబాయి తదితర జరుపుకున్న తర్జనలు ఆయన నిరసించారు. కేంద్ర ప్రభుత్వం దాన్ని బోత్సహిస్తున్నదని కూడా ఆయన విమర్శించారు.

పాక్ రాజ్యాంగానికి సవరణలు

కరాచీ. డిసెంబరు 16

పాకిస్తాన్ జాతీయ పార్లమెంటు. రాష్ట్రపతి పదవికి సంబంధించిన రాజ్యాంగానికి పార్లమెంటు నేడు సవరణను ఆమోదించింది

మాజీ అధ్యక్షులకు పీఠికలకు గవర్నర్లకు మంత్రులకు కళలు. సాహిత్యం. విజ్ఞాన శాస్త్రాలలో ప్రముఖులకు కాబోయే పార్లమెంటులో 10 సీటు కేటాయించడానికి వీలుగా 5 సీట్లు ఎత్తివేసి పాకిస్తాన్‌కు. 5 సీట్లు తూర్పు పాకిస్తాన్‌కు కేటాయించబడ్డాయి

రాష్ట్రీ శాసనసభలో మూడు సీటు. పార్లమెంటులో అంతకు మించిన సీట్లు మహిళలకు ప్రత్యేకించబడ్డాయి.

రాజ్యాంగానికి చేయబడిన సవరణలు 1970 నుండి అమలుజరపబడతాయి.

భూకంప బాధితులకు పలుచోట్ల 'సహాయ నిధుల' ఏర్పాటు

పూనా డిసెంబరు 16

కొయనాలోనూ పరిసర గ్రామాలలోను భూకంపంవల్ల నష్టపడిన ప్రజలకు తమ ఒకరోజు వేతనాలను ఇవ్వాలని స్థానిక హిందూస్థాన్ ఏంటిబయాటిక్స్ కర్మాగారపు ఉద్యోగులు నిర్ణయించారు.

వీరు ఇప్పటికే మొదటి దఫాగా రు. 3 వేలను పూనా మేయర్‌కు సమర్పించారు

రెండవ దఫాగా 7 వేల రూపాయలను ఒకటిరెండురోజులలో సంపటానికి నిర్ణయించారు.

పూనా ఎయిర్ డోమెస్టిక్ పోర్టులో కొయనా 5 వేలరూపాయలను ఈ నిధికి సేకరించారు వీరు ఈడబ్బును త్వరలోనే పూనా మేయర్‌కు సమర్పిస్తారు.

పూనావిశ్వవిద్యాలయం 'కొయనా సహాయ నిధి' నొకదానిని ప్రారంభించింది. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ హెచ్ వి. పాన్కర్ 101 రూపాయలను ఈనిధికి విరాళంగా ఇచ్చారు.

బస్సుతో రైలు ఢీ: 7 గురి దుర్మరణం

క్యూబాలో దుర్ఘటన

హవానా. డిసెంబరు 16

పడమర క్యూబాలో ఒక రైలు గేటును దాటుతున్న బస్సును రైలు ఢీకొనటం వలన 7 గురు ప్రయాణీకులు తమ్మోయారు మరో 17 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

హవానాకు పడమర దిశగా 110 మైళ్ళ దూరంలోవున్న పినర్ డెల్‌రియో పట్టణంలో ఈ దుర్ఘటన జరిగింది

వాక్సిన్‌స్కికి న్యుమోనియా

ఇటీవల గుండె మార్చబడిన వ్యక్తి

కేపటౌన్ డిసెంబరు 16

ఇటీవల గుండెమార్చబడిన వాక్సిన్‌స్కికి కొద్దిగా జ్వరం. దగ్గు న్యుమోనియా వచ్చినట్లు నేడు వెల్లడైనట్లు తెలియజేశారు

24 గంటల్లోనూ. 48 గంటలలోనూ కాని వాక్సిన్‌స్కికి న్యుమోనియా తగ్గిపోతుందని ఆయన అన్నారు.

కెనిసిన్ ఇంటర్వ్యూ అయిన తర్వాత ప్రొఫెసర్ క్రిస్టియన్ బెర్నార్డ్ వెంటనే వాక్సిన్‌స్కి వద్దకు వెళ్లారు.

ఆయనకు తెల్లకణాలు ఎక్కువయ్యాయని గుండెలో నొప్పి. దగ్గు వస్తున్నట్లు తెలియజేశారని వెల్లడించారు

వాక్సిన్‌స్కికి కొత్తగుండె అమర్చిన వివరాలు విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

(యు. యన్. ఐ.)

కల్యాణదుర్గంలో హైస్కూలు విద్యార్థుల సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

కల్యాణదుర్గం. డిసెంబరు 16

నేడిక్కడ జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు ఈ నెల 11 వ తేదీన అధికారులు తిరిగి తెరిచిన తరువాత. విద్యార్థులు పెద్ద నిరసన ప్రదర్శన జరిపారు. విద్యార్థులు ఊరేగింపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జీ జరిపి. దారుణమైన లాఠీఛార్జీ జరిపారు. విద్యార్థులు పోలీసుల బారి నుండి తప్పించుకోవడానికి దిగ్గరలోనున్న కొండను ఎక్కాల్సి వచ్చింది. 10 మంది విద్యార్థులకు తీవ్రమైన గాయాలు తగిలాయి"

"అదేరోజు అర్ధరాత్రి పోలీసులు విద్యార్థుల నివాసాలపైన. ప్రభుత్వ హాస్టల్ పైన దాడిజరిపి. తిరిగి విద్యార్థులను దారుణంగా దాడిచేశారు. 14 మంది విద్యార్థులను అరెస్టు చేశారు."

"విద్యార్థులను మేజిస్ట్రేటుముందు హాజరు పరచేముందు తరువాత. విద్యార్థులకు సంకెళ్లు వేసి. తాళ్ళతోటి కట్టి తరలించి అవమానించారు."

"పోలీసుల ఈ నీచకృత్యాలకు నిరసనగా అలూకా అంతటా విద్యార్థులు నిరసన ప్రదర్శనలు జరిపారు కొన్నిచోట్ల విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీలు జరిపారు. కొందరి మీద జులుము లేకుండా కేసులు పెట్టారు."

"విద్యార్థుల కోర్కెలను తీర్చకుండా ప్రభుత్వం వారిమీద అమానుష కాండను దిగజారి రాక్షసం. పెంచిన ఫీజులను తగ్గించక పోయినట్లయితే అనేకమంది విద్యార్థులు తమ చదువును మానుకోవలసిన్న గత్యంతరం లేదు"

"అందువల్ల ప్రభుత్వం విజ్ఞత కనబరిచి వెంటనే విద్యార్థుల కోర్కెలను అమోదించి. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలి" అని శ్రీ ధర్మభిక్షం తన ప్రకటనలో డిమాండు చేశారు

న్యాయ విచారణ గదిలో విద్యార్థుల నినాదాలు

లక్నో. డిసెంబరు 15

ఇంగ్లీషు వ్యతిరేక నినాదాలిస్తూ నేడు ఇక్కడి జిల్లా మేజిస్ట్రేట్ న్యాయ విచారణ గదిలోకి ప్రవేశించిన 4 గురు గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు న్యాయాధికారి. 50 జరిమానాలేక రెండు నెలల శిక్ష విధించారు.

హెచ్.ఎం.టి. విస్తరణ వాయిదా

హైదరాబాదు, డిసెంబరు 16

యంత్ర పరికరాల వ్యాపారంలో ప్రస్తుతం ఏర్పడిన మాంద్యం కారణంగా నాలగవ ప్రణాళిక కాలంలో తలపెట్టిన విస్తరణ పథకాన్ని ప్రభుత్వ రంగంలో వి హెచ్ టి మెషిన్‌టూల్స్ కర్మాగారం విరమించింది.

ఈ విషయం పత్రికలవారికి విడుదల చేసిన వార్షిక నివేదికలో పై విషయం వెల్లడి అయింది.

ఎన్ని ప్రయత్నాలు జరిపినప్పటికీ తయారయిన యంత్ర పరికరాలు విడుదల గావటం లేదు 1966 ఏ ప్రియల్ నెలలోను 140 లక్షల విలువగల పరికరాలు విడుదల పుండగా 1967 మార్చి నెల నాటికి ఈ విలువలు రు. 225 లక్షలకు పెరిగాయి

విదేశ ఎగుమతులకోసం ప్రాంక్‌ఫర్ట్‌లోనూ న్యూయార్క్‌లోనూ రెండు కార్యాలయాలను 1966 అక్టోబరు 18 వ ప్రారంభించటం జరిగిన తరువాత రు 30 12 లక్షల విలువగల యంత్రాలను ఎగుమతి చేయటం జరిగింది.

అయితే గడియారాల నిర్మాణ ఫ్యాక్టరీ అభివృద్ధికి మాత్రం ఈ మాంద్యం ఎటువంటి ఆటంకం కలిగించలేదు.

నాణ్యత ప్రమాణాల కాంతో 5 లక్షల గడియారాలు ఉత్పత్తిచేసే దిశగా ఫ్యాక్టరీని విస్తరించడానికి హెచ్ ఎమ్ టి తలపెట్టింది ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపటంకూడ జరిగింది.

జనవరి 2వ వారంలో ఢిల్లీలో ఎ. ఐ. సి. సి

త్వరలో కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ డిసెంబరు 16

ఎ. ఐ. సి. సి. సమావేశం జనవరి 3 వ వారంలో ఢిల్లీలో జరగనున్నది. డిసెంబరు 19 న జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఎ. ఐ. సి. సి. సమావేశం ఎప్పుడు జరిగేది తాంచనప్రాయంగా నిర్ణయిస్తారు.

ఎ ఐ సి సి సమావేశానికి ఢిల్లీ కాంగ్రెసు ఏర్పాట్లు చెయ్యడానికి వీలుగా ఢిల్లీ కాంగ్రెసు నాయకులు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధాన మంత్రితో సంప్రతించినట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో పార్టీలో జరగవలసివ